క్లుప్తంగా

కనక మహాలక్ష్మికి పంచామృతాభిషేకాలు



అమ్మవారికి పంచామృత క్షీరాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

చీపురుపల్లి: పట్టణంలోని కనకమహాలక్ష్మి అమ్మవారికి పంచామృత క్షీరాభిషేకాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం చేపట్టారు.

భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ



ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

గుర్ల: మండలంలోని కెల్లలో అభయ అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు ఆదివారం ఘనంగా చేపట్టారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ సూర్యనారాయణ రాజు , స్థానిక నేతలు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించికుని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.

సిరిమాను గుర్తింపు



సిరిమాను వద్ద పూజలు చేస్తున్న భక్తులు

గుర్ల: మండలంలోని దమరసింగి శ్యామలాంబ తల్లి పండుగ వచ్చే నెలలో జరగనుంది. పండుగ సందర్భంగా అమ్మవారి సిరిమానును గరివిడి మండలంలోని తోండ్రంగిలో తిరుమలరాజు వర్మకు చెందిన చింత చెట్టును గుర్తించి, ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ సూర్యనారాయణరాజు సిరిమాను దర్శించుకున్నారు. అనంతరం సిరిమానును డప్పువాయిద్యాల నడుమ దమరసింగి గ్రామానికి తరలించారు.

పరామర్శ



ఎంపీపీ హైమావతిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గంట్యాడ: మోకాళ్లకు శస్త్రచికిత్స చేసుకున్న ఎంపీపీ పీరుబండి హైమావతిని రామవరంలోని ఆమె స్వగృహంలో గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ఆదివారం సాయంత్రం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వర్రి నరసింహమూర్తి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు నారాయణమూర్తి రాజు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాలపై నిఘా



గొల్జాంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

లక్కవరపుకోట: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టామని ఎస్.కోట సీఐ ఉపేంద్ర తెలిపారు. ఎల్.కోట పోలీస్‌స్టేషన్ పరిధిలోని గొల్జాం, కిత్తన్నపేట, చందులూరు,లక్కవరపుకోట గ్రామాల్లో సాయుధ బలగాలతో ఎస్ఐ ఆర్.గోపాల రావు ఆధ్వర్యంలో ఆదివారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

చెప్పారంటే... చేస్తారంటే



- వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం
- ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తిగా సీఎం జగన్‌పై ప్రజలకు విశ్వాసం

ఆయన మాట ఇచ్చారంటే కచ్చితంగా చేసి తీరుతారని ప్రతి ఒక్కరూ నమ్ముతారు. చెప్పారంటే...చేస్తారంతే అనే మాట ఆయన విషయంలో అక్షరాలా నిజమని విశ్వసిస్తారు. గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు అమలు చేసిన తీరు, చేసిన అభివృద్ధే అందుకు నిదర్శనం. 2019 ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేశారు. మేనిఫెస్టోను ఒక భగవద్గీత, ఒక బైబిల్, ఒక ఖురాన్‌లా భావించి అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుంది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవే కాకుండా, చెప్పని పథకాలు, కార్యక్రమాలను గడిచిన ఐదేళ్లలో ఎన్నో చేశారు. అందువల్లే శనివారం సీఎం జగన్ విడుదల చేసిన 2024 ఎన్నికల మేనిఫెస్టోపై సర్వత్రా హర్షాతిరేకా లు వ్యక్తమవుతున్నాయి.

– సాక్షి నెట్‌వర్క్

రైతులకు మరింత భరోసా



రైతు భరోసా పథకం కింద రైతులకు ఏటా పంటల పెట్టుబడి సాయంగా ఈ అయిదేళ్లు రూ.13,500 చొప్పున ఇచ్చారు. ఇప్పు డు ఈ మొత్తాన్ని రూ.16,000కు పెంచారు. ఇది రైతుకు మరింత భరోసా నిస్తుంది. ఉచిత పంటల భీమా, సున్నా వడ్డీకి పంట రుణాలు, వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్, రైతు భరోసా కేంద్రాల ద్వారా సేవలు ఇలా అన్ని పథకాలు కొనసాగుతా యని చెప్పి రైతాంగానికి అన్ని విధాలా దన్నుగా సీఎం జగన్ నిలబడ్డారు. – చింతల లక్ష్మణ, రైతు, సీతంపేట, ఎస్.కోట మండలం

బీసీలకు పెద్దపీట..



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్ల పరిపాలనలో బీసీలకు పెద్దపీట వేశారు. డీబీటీ ద్వారా రూ.1.28 లక్షల కోట్లు , నాన్ డీబీటీ ద్వారా 53 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు రాజకీయంగా ఎదగాలనే లక్ష్యంతో అన్ని నామినేటెడ్ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించారు. తాజా మేనిఫెస్టోలో కూడా బీసీలకు పెద్దపీట వేయడం గొప్ప విషయం.

– బెవర ఉమాకుమారి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, చీపురుపల్లి

బీమాతో కుటుంబ భద్రత



లారీ, ఆటో, మేక్సీకాబ్, టిప్పర్, ట్యాక్సీ డ్రైవర్లకు రూ.10 లక్షల ప్రమాదా బీమా ఇస్తామని చెప్పి డ్రైవర్ల కుటుంబానికి భద్రత కల్పించారు. నిత్యం రోడ్లపై ఉండే మాలాంటి వారికి ప్రమాద బీమా అవసరం. ప్రభుత్వమే ఉచితంగా మాకు బీమా సదుపాయం కల్పిస్తుందని హామీ ఇవ్వడం ఆనందంగా ఉంది. జగన్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతారనే నమ్మకం మాలో ఉంది.

– కొరుపోలు సూర్యపాత్రుడు, లారీ డ్రైవర్, బక్కునాయుడుపేట, వేపాడ మండలం

కచ్చితంగా నెరవేరుస్తారు..



2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్ని సీఎం జగన్ అమలు చేశారు. ఆయన మాట ఇస్తే తప్పక నెరవేరుస్తారు. వలంటీర్ల ద్వారా ప్రతి నెలా ఒకటో తేదీన ఉదయాన్నే ఠంచన్‌గా ఇంటి వద్దనే పింఛన్ ఇచ్చారు. ఇది నిజంగా మాలాంటి దివ్యాంగులకు వరం. పింఛన్ రూ.500 పెంచడం చాలా ఆనందదాయకం. చంద్రబాబు మాటలు నమ్మలేము. జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారంటే కచ్చితంగా నెరవేరుస్తారు.

– పతివాడ సత్యనారాయణ, దివ్యాంగుడు, ఎం.కె.వలస, జామి మండలం

ప్రతి హామీని అమలు చేశారు



గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాటకు జగన్ కట్టుబడి ఉన్నారు. వైఎస్సార్ చేయూత పథకంలో భాగంగా 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయసు ఉన్న మహిళలకు ఏటా రూ.18,750 చొప్పున ఇస్తామని చెప్పిన హామీని అమలు చేశారు. ఈ పథకాన్ని కొనసాగిస్తామని చెప్పడం ఆనందంగా ఉంది.ఈ పథకం మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. చేయూత పథకంతో పాటు ఇతర పథకాల ద్వారా అందిన ఆర్థిక సహాయంతో ఎవరికి వారు సొంతంగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. – చాపరాల అక్కమ్మ, ధర్మవరం, ఎస్.కోట మండలం

ఇంతకన్నా ఏం చేయాలి..



పిల్లలను బడులకు పంపించే తల్లులకు ఏటా రూ.15 వేల చొప్పున మా ఖాతాలకు వేశారు. వచ్చే అయిదేళ్లలో ఏటా రూ.17 వేలు చొప్పున ఇస్తామని చెప్పారు. నాడు–నేడులో భాగంగా స్కూళ్లను బ్రహ్మాండగా తయారు చేశారు. మంచి చదువు చెప్పి, మంచి భోజనం పెడుతూ, వాళ్లకి కావాల్సిన విద్యాసామగ్రి అంతా ఆయనే ఇస్తున్నాడు. ఇంతకన్నా ఏం చేయాలి.

– వంగలపూడి ప్రశాంతి, ధర్మవరం, ఎస్.కోట మండలం

రుణపడి ఉంటాం..



ఆటోలో, టాక్సీలు నడిపే వారికి వాహనమిత్ర పథకంలో భాగంగా ఏటా రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఇప్పుడు అది కొనసాగిస్తూనే సొంతంగా టిప్పర్, లారీ నడిపేవారికి పథకం వర్తింపు చేస్తామని చెప్పారు. రూ.10 లక్షల ప్రమాద బీమా కల్పిస్తామని హామీ ఇచ్చి డ్రైవర్ల కుటుంబానికి భద్రత కల్పించారు. ఆటో, ట్యాక్సీ, లారీ కొనుగోలుకు రూ.3లక్షల రుణం ఇస్తూ, దానిపై 6శాతం వరకే వడ్డీ భారం ఉండేలా చూస్తామని ఇచ్చిన హామీ ఎంతో మందికి మేలు చేస్తుంది. జగనన్నకు రుణపడి ఉంటాం.

– నక్కరాజు ఎర్నాయుడు, ఆటోడ్రైవర్, సీతంపేట, ఎస్.కోట మండలం

అభివృద్ధి చేసి చూపించాం..



మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

- జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

చీపురుపల్లి: టీడీపీ నేతల మాదిరిగా మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేయలేదని.. ఐదేళ్లలో అభివృద్ధి చేసి చూపించామని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర డిప్యూటీ కోఆర్డినేటర్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కర్లాం గ్రామంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కర్లాం గ్రామం ఒకప్పుడు టీడీపీకి కంచుకోటగా ఉండేదన్నారు. అటువంటి పంచాయతీని తొలిసారిగా వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకుందని చెప్పారు. ఎంతో కాలంగా టీడీపీకి మద్దతిస్తున్న నేపథ్యంలో గ్రామాభివృద్ధికి టీడీపీ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలు ఆలోచించాలన్నారు. అంతేకాకుండా 2014 నుంచి 2019 కాలంలో ఉన్న అప్పటి మంత్రి కర్లాం గ్రామాన్ని దత్తత తీసుకున్నారని గుర్తు చేశారు. గ్రామంలో ఎటువంటి మౌలిక వసతులు కల్పించారో ప్రజలు గుర్తించాలని కోరారు. 2019లో వైఎస్సార్‌సీపీ గెలిచిన తర్వాత జాతీయ ఓబీసీ కమిటీని కర్లాం తీసుకువచ్చి పోలినాటి వెలమలను ఓబీసీలో చేర్చాలే చేశామన్నారు. ఓబీసీ ధ్రువపత్రాలతో యువత విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వర్తిస్తున్నాయని చెప్పారు అలాగే ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. రోడ్లు, సచివాలయం, ఆర్‌బీకే, డిజిటల్ లైబ్రరీ, ఇతర భవనాలు, మౌలిక వసతులు కోసం ఈ ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కర్లాం గ్రామానికి రూ. 7 కోట్లు మంజూరు చేసిందన్నారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేసినట్లు తెలిపారు. టీడీపీ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచన చేసి వైఎస్సార్‌సీపీకి మద్దతు పలకాలని కోరారు. ఎమ్మెల్యేగా బొత్స సత్యనారాయణను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బాణాన భాగ్యలక్ష్మి, గ్రామ నాయకులు బాణాన శ్రీనివాసరావు, బాణాన రమణ, మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల వరహాలనాయుడు, బెల్లాన త్రినాథరావు, తదితరులు పాల్గొన్నారు.

కుల,మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు



కొర్లాంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

- గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స అప్పలనరసయ్య
- కొర్లాం, పొల్లంకి, పీఎస్‌పురం, రేగుబిల్లిలో ఎన్నికల ప్రచారం



పొల్లంకిలో ప్రచారం రథంపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గంట్యాడ: వైఎస్సార్‌సీపీ హయాంలో పార్టీలు, కుల మతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామని గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని కొర్లాం, పొల్లంకి, పెంటశ్రీరాంపురం, రేగుబిల్లి గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని చెప్పారు. చంద్రబాబు పాలనకు సీఎం జగన్ సంక్షేమ పాలనకు మధ్య తేడాని ప్రజలు గమనించాలని కోరారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా 70 వేల కోట్ల రూపాయలను విద్యారంగ అభివృద్ధికి కేటాయించిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. దళారులు లేకుండా సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసినట్లు చెప్పారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు ప్రజలను దోచుకుతిన్నాయని ఆరోపించారు. ఏ పని కావాలన్నా జన్మభూమి కమిటీలకు లంచం ఇవ్వాల్సిన పరిస్థితులుండేవని చెప్పారు. వైఎస్సార్‌సీపీ హయాంలో వలంటీర్, సచివాలయ వ్యవస్థల సహకారంతో అవినీతి లేకుండా పథకాలు మంజూరవుతున్నాయని తెలిపారు. గతంలో చంద్రబాబు డ్వాక్రా, రైతు రుణాలు మాఫీ చేస్తానని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. కాని జగన్ మోహన్‌రెడ్డి డ్వాక్రా మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో రుణమాఫీ చేశారని కొనియాడారు. విశాఖ పరిపాలన రాజధాని అయితే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటర్లు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు వర్రి నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు జాగరపు అప్పారావు, జేసీఎస్ కన్వీనర్ రామసూర్యం, ఎంపీటీసీ సభ్యులు చప్ప ఊహ, సిరపురపు శ్యామల, మెరుపుల అవుతారం, సర్పంచ్ కరక గౌతమి, రెడ్డి రమణమ్మ, కె. కష్ణమూర్తి, ఏఎంసీ డైరెక్టర్ కోళ్ల కొండమ్మ, పార్టీ నాయకులు కరక శ్రీను, చప్ప చిన్న, కరక మహేష్, భోశం ఎర్నాయుడు, నారాయణమూర్తిరాజు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి



బొడ్డవరలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

- ఎన్నికల ప్రచారంలో ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి



ఎమ్మెల్యే కడుబండికి హారతులు పడుతున్న మహిళలు

శృంగవరపుకోట: అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని, మే13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాల ని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. ఆదివారం రాత్రి మండలంలోని బొడ్డవర, అమ్మపాలెం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఐదేళ్ల కాలంలో పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరినీ వెతుక్కుంటూ వచ్చి పథ కాలు అందించామని చెప్పారు. నవరత్నాల పథకాలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. వలంటీర్లు, సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ సేవలన్నీ గ్రామాల్లోనే ప్రజలకు అందేలా చేశామని వివరించారు. అవినీతి, లంచగొండితనం లేని పారదర్శక పాలన జగన్ ఒక్కడితోనే సాధ్యమని అన్నారు. టీడీపీ నాయకు ల మాయమాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. మాజీ ఎమ్మెల్యే హైమావతి, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, సర్పంచ్ డి.మీన, పార్టీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, ఫోక్ అకాడమీ డైరెక్టర్ వి.రాంబాబు, జేసీఎస్ ఇన్‌చార్జి వి.సతీష్, గ్రామపెద్దలు టి.సాంబరాజు, అల్తి బాబూరావు, సన్యాసిదేముడు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించండి



మాట్లాడుతున్న డీఎస్పీ ఏఎస్ చక్రవర్తి

చీపురుపల్లి: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని డీఎస్పీ ఏఎస్.చక్రవర్తి కోరారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలోని పిల్లపేట, జి.అగ్రహారం, తదితర ప్రాంతాలకు చెందిన అన్ని పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసేలా సహకరించాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో చాలా పటిష్టమైన చట్టాలు అమలులో ఉన్నాయని తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసినా, వారిని భయభ్రాంతులకు గురిచేసినా కేసులు నమోదు చే యడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్సై కె.కిరణ్‌కుమార్‌నాయుడు ఉన్నారు.

ఇచ్చిన మాటకు కట్టుబడే నాయకుడు జగన్..

- అమలు చేయగల హామీలనే మేనిఫెస్టోలో పెట్టాం
- టీడీపీలా మోసం చేయం..
- ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, తదితరులు

శృంగవరపుకోట: అమలు చేయగల హామీలనే పార్టీ మేనిఫెస్టోలో పెట్టామని.. ఇచ్చిన మాటకు కట్టుబడే నాయకుడు జగన్ మోహన్‌రెడ్డి అని ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే హైమావతి, పార్టీ పరిశీలకుడు తైనాల విజయ్‌కుమార్, తదితరులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబునాయుడులా తప్పుడు హామీలు గుప్పించే సంస్కారం జగన్ మోహన్‌రెడ్డికి లేదన్నారు. అమ్మఒడి పథకాన్ని రూ. 15 వేల నుంచి 17 వేల రూపాయలు చేశారని, రైతు భరోసా లబ్ధిని కూడా 16 వేల రూపాయలకు పెంచారన్నారు. అలాగే యువతలో స్కిల్ డవలప్‌మెంట్ కోసం 175 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ హబ్స్, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ, ఆశా, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాల్లో అర్హత కల్పించారన్నారు. ఆస్పత్రులను అభివృద్ధి చేసి, వైద్యుల సంఖ్య పెంచారన్నారు. రూ.20 వేల కోట్లతో పోర్టులను అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రస్తుత ఎన్నికల మేనిఫెస్టోలో అమలు చేయగల హామీలు మాత్రమే చెప్పామని స్పష్టం చేశారు. చంద్రబాబులా ఆచరణ సాధ్యం కాని మేనిఫెస్టోను జగనన్న ప్రకటించరని తెలిపారు. హైమావతి మాట్లాడుతూ.. రాబోయే ఐదేళ్లలో అద్భుతమైన పథకాలు అమలు చేసేందుకు జగనన్న సిద్ధంగా ఉన్నారని, మహిళా సాధికారత కోసం మనస్ఫూర్తిగా పని చేసేలా మానిఫెస్టోను రూపొందించారని కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఎం.వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ పీవీ రమణ, ఫోక్ అకాడమీ డైరెక్టర్ రాంబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, సర్పంచ్ కె.వెంకటరావు, షేక్ రహ్మాన్, డి.పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

దమ్మున్న నాయకుడికే మద్దతు..

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మే13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలి.. కల్లబొల్లి కబుర్లు చెప్పే నాయకులను పక్కనబెట్టి, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన దమ్మున్న నాయకుడు జగనన్నకు మద్దతు పలకాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు.. చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులు బొత్స సత్యనారాయణ, బొత్స అప్పలనరసయ్య, కడుబండి శ్రీనివాసరావు, విజయనగరం, విశాఖపట్నం ఎంపీ అభ్యర్థులు బెల్లాన చంద్రశేఖర్, బొత్స ఝాన్సీలక్ష్మికి మద్దతుగా నాయకులు గ్రామాల్లో ఆదివారం విస్తృత ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్



జామి: జాగరంలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ గొర్లె సరయు, పార్టీ మండల కన్వీనర్ రవికుమార్, తదితరులు



శృంగవరపుకోట: కొత్తూరులో ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ రమణ, తదితరులు



మెరకముడిదాం: మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, తదితరులు



మెరకముడిదాం: శాతంవలసలో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ సోదరి వెంకటలక్ష్మి, కోడలు పూజిత, నాయకులు



చీపురుపల్లి రూరల్: గరివిడిలో ప్రచారం నిర్వహిస్తున్న ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బొత్స సందీప్, తదితరులు



చీపురుపల్లి: వంగపల్లిపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు శ్రీనివాసుల నాయుడు, వరహాలనాయుడు, జి.రామదాసు, తదితరులు



బొండపల్లి: మండల కేంద్రంలోని యాతపేటలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ బండారు బంగారం,నాయకులు



దత్తిరాజేరు: ఎస్.భూర్జవలసలో ప్రచారం నిర్వహిస్తున్న బొత్స గురునాయుడు, మండల నాయకులు



వేపాడ: రాయుడుపేటలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న మండల నాయకులు



గుర్ల: గొలగాంలో ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్న జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, నాయకులు



కొత్తవలస: కర్రిచిన్నయ్యపాలెంలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ శ్రీదేవి, తదితరులు



లక్కవరపుకోట: చందులూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ జి.శ్రీనివాసరావు తదితరులు